

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 144 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 25, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# దీర్ఘ కాలిక సమస్యలపై దృష్టి సారించండి !










ప్రభుత్వ ఆధీనంలోని సమస్యలన్నీ పరిష్కరించబడాలి
ప్రజల మేలుకొరకే ప్రభుత్వాలు ఏర్పాటు చేయబడ్డాయి
ఇతర పార్టీల పేరు మీద సమస్యల పరిష్కారానికి విముఖత చూపడం దేనికోసం
రాష్ట్రంలో నెలకొల్పబడిన సమస్యలన్నీ ప్రభుత్వ కార్యాలయాల వైఫల్యాలే కారణం
సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ముందుకు రావాలి
ప్రజలను ఆదుకోవాలనే ఆలోచన లేకనే ఇవన్నీ సంభవిస్తున్నాయి
ప్రభుత్వ కార్యాలయాల్లో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన సమస్యలు
ప్రభుత్వ అధికారులకు పైస సంపాదన మీద ఉన్న శ్రద్ధ సేవా అనే చిత్తశుద్ధిపై లేదు
తెలంగాణను సమస్యల సుడిగుండంలో ముంచుతున్నారు
ప్రజల నమ్మకాలు వమ్ము చేయబడుతున్నాయి
ప్రజలను నమ్మిస్తూ మోసం చేయడంలో అందరూ చేరిపోతున్నారు
డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోతున్న దీర్ఘకాలిక సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డాక్టర్ బరిగెల శివ గుర్తు చేశారు.ఆర్టీసీ సమ్మె నోటీసు ఇచ్చి 50 దినాలు గడుస్తున్నప్పటికిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్టీ పట్టనట్టు వ్యవహరించడంతో సమస్య తీవ్ర స్థాయికి పెరిగిపోయి జటిలమైందని దానివల్ల ఆర్టీసీ కార్మికులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితిలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పదేపదే హామీ ఇస్తున్నప్పటికిని కార్మిక సంఘాలు ఆర్టీసీ ఉద్యోగులు ఉద్యమం చేస్తుండడం ప్రభుత్వం ఇస్తున్న హామీలపై ఆర్టీసీ కార్మిక సంఘాలకు నమ్మకం లేకుండా పోతుందన్నారు.నర్సంపేటలో శంకర్ గౌడ్ నల్గొండలో మరో ఆర్టీసీ కార్మికుడు వరంగల్ లో ఇంకో ఆర్టీసీ కార్మికుడు ఇలా

- మిగతా 2లో..

## ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ చర్చలు ఫలప్రదం..

తెలంగాణలో రేపటి నుంచి రోడ్డెక్కనున్న బస్సులు!
సమ్మె విరమించేందుకు కార్మిక సంఘాల అంగీకారం
శనివారం ఉదయం నుంచి యథావిధిగా బస్సు సర్వీసులు
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన భేటీ
అధికారికంగా వెలువడనున్న ప్రకటన



6

## ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ...

లిఖితపూర్వక హామీకి జేఏసీ నేతల డిమాండ్
సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, లక్ష్మణ్
శంకర్ గౌడ్ మృతిపట్ల మంత్రులు, జేఏసీ నేతల సంతాపం
29 అంశాలకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపిన మంత్రులు
మూడు అంశాలపై అధ్యయనం చేయాలన్న మంత్రులు



6

## తెలంగాణలో ఐపీఎస్ అధికారుల భారీ బదిలీలు - హోం శాఖలో కీలక మార్పులు

2

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట

2011 మిలియన్ మార్చ్ కేసులను కొట్టివేసిన హైకోర్టు
ట్యాంక్‌బండ్‌పై నాడు నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్తత
కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై కేసు నమోదు



5




## కాళేశ్వరం తీర్పుపై సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్

హైదరాబాద్ 24/ ఏప్రిల్ /2026 (జై భీమ్ న్యూస్)

కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా Jai Bheem TV

# దీర్ఘకాలిక సమస్యలపై దృష్టి సారించండి

మొదటి పేజీ తరువాయి

చెప్పుకుంటూ పోతూ ఉంటే రోజుకొకరు చొప్పున ఆత్మహత్యల పేరుమీద బలవన్మరణాలకు పాల్పడుతున్నారని దానిని ప్రభుత్వమే తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.సమస్యను జటిలమయ్యేంతవరకు చూడడం ప్రభుత్వ దక్షత తగ్గిపోయిందన్నారు.ఇప్పటికే విద్యుత్ శాఖ ఉద్యోగులు ధర్నాలు చేస్తుండగా వాళ్లకు తోడుగా ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెకు దిగడం ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందన్నారు.దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలను చెల్లిస్తామని ప్రమాణం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ సమస్యను పెండింగ్లోనే పెడుతూ కాలయాపన చేస్తుందన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ సృష్టికర్త ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం విద్యార్థులు చదువుకుంటున్న కోర్సులకు ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తుందని ఏదైతే విద్యార్థుల పక్షాన స్కీంను ప్రవేశపెట్టారో నేడు అది కనుమరుగయ్యే ఆస్కారాలు కనిపిస్తున్నాయని విద్యార్థులకు నేరుగా ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తామంటూ 2023లో కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడ్డాక అధికారికంగా ప్రకటన విడుదల చేయగా నేటి వరకు 12,000 కోట్ల రూపాయల పైచిలుకు బకాయిలు ప్రభుత్వం వద్ద జాప్యమవుతుండగా విద్యార్థులు చదువులకు తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయన్నారు.ప్రధాన అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం నిర్మాణాలు చేపడుతున్న ప్రభుత్వాలు కొన్ని సందర్భాల్లో ఎన్నికల కోడ్ నియమాలంటూ మరికొన్ని సందర్భాల్లో కాంట్రాక్టర్లు మార్చి మార్చి ప్రయోగాలు చేస్తూ మొత్తం మీద అభివృద్ధి పనులకు ఆటంకాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు.పదవి విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించకపోవడం వల్ల ఏకంగా ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేయడం ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.మహిళా భృద్ధి చెల్లించకపోవడం ప్రభుత్వ లోకమేనన్నారు.రైతులకు రైతు భరోసా చెల్లించకపోవడం తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులు నాలుగు కోతల వరకు రుణం లేకుండా రైతు భరోసా లేకుండా పంటలు పండించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.అప్పుడప్పుడు మధ్యస్థంగా రైతులకు రైతు భరోసా చెల్లిస్తున్నామంటూ ప్రభుత్వాలు ప్రకటనల ద్వారా తెలియజేస్తున్నప్పటికిని అనుకున్న స్థాయిలో రైతు భరోసా సఫలీకృతం కాకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవలు కుంటుపడిపోతున్నాయని ప్రైవేట్ కార్పొరేట్ వైద్య సేవలు పైపెచ్చుగా కొనసాగుతున్నాయని వాటి వల్ల పేద ప్రజలు కాస్ట్లీ వైద్యం చేయించుకునే ఆస్కారం లేకుండా పోతుందన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి కార్పొరేట్ వైద్య సేవలు చేయించుకొనుటకు వెసులుబాటు కల్పిస్తామని హెల్త్ కార్డ్స్ పంపిణీ చేస్తూ ప్రజలను ఆదుకుంటున్నామని ప్రభుత్వం పలికిన మాటల్లో వాస్తవం ఎంతో అబద్ధం ఎంతో ప్రభుత్వమే నిర్ణయించుకోవాలన్నారు. నిరుద్యోగుల విషయానికి వస్తే జాబ్ క్యాలెండర్ ఆధారంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ శాఖలలో ఖాళీ అవుతున్న ఉద్యోగాలను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తూ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం చేసిన ప్రకటనల్లో సత్యం వీగిపోతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తున్న కూలీలకు కార్మికులకు లేబర్ ఆక్ట్ ఆధారంగా జీతాలు చెల్లించాల్సిన ఆయా సంస్థలు కార్మికులను కూలీలను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కార్మికులకు కూలీలకు రోజువారిగా నిలవారిగా చెల్లించే జీతాలలో చాలా తక్కువ మొత్తంలో జీతాలు చెల్లిస్తూ మిగిలిన వాటన్నిటిని లంచాల రూపంలో ఆయా కార్యాలయాలు పంచుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి విధానాలు ప్రతి చోట జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో కార్మికులకు కూలీలకు కనీసం పూట గడపడం కష్టతరంగా మారిపోతుందన్నారు.మండుటెండలో నిలబడి పనిచేస్తున్న కార్మికులకు సహాయపడాల్సిన ప్రభుత్వ వ్యవస్థలు, ఆదుకోవాల్సిన ప్రైవేట్ వ్యవస్థలు కనికరం లేకుండా ప్రవర్తిస్తుండడంతో ఎండవడ దెబ్బకు ప్రాణాలు పోయే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. రాజకీయ నాయకులకు ఉన్నటువంటి వెసులుబాటు రాష్ట్రంలో గాని పక్క రాష్ట్రాల్లో గాని దేశంలో గాని ఎక్కడ లేదని తెలిపారు.పదవిలో ఉన్న పదవిలో లేకపోయినా కావాల్సిన పెన్షన్ రావలసిన జీతాలు వస్తూనే ఉన్నాయని కేవలం ఐదు సంవత్సరాల పాటు రాజకీయంలో ఉన్నందుకే కావాల్సినన్ని బెనిఫిట్స్ తో అత్యంత విలువైన సొమ్మును స్వీకరిస్తున్న రాజకీయ నాయకులు 35 సంవత్సరాల కాలం పాటు ఉద్యోగం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ పొందాక వాళ్లకు రావాల్సిన కనీస బెనిఫిట్స్ను ఇవ్వకుండా ప్రభుత్వం అడ్డంకులు, ఆటంకాలు ఇబ్బందులు సృష్టించడం సమాజాన్ని ఎటువైపు నడిపిస్తున్నారో ఎవరికి అంతుచిక్కడం లేకుండా పోతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి సహకరించినట్లుగా మరెవ్వరు తోడ్పాటును అందించలేదనేది పలు సందర్భాల్లో ప్రభుత్వ పెద్దలే స్వయంగా అంగీకరించి వికలాంగుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో సహకారాన్ని అందిస్తామని ఉన్నత స్థాయి ప్రమాణాలు చేసి నేటి వరకు గత ప్రభుత్వం కొనసాగించిన పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం చేసేదేమీ లేదు అనే విధంగా 2023 శాసనసభ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వికలాంగుల పెన్షన్స్ పెంచకుండా అనేక రకాలుగా మానసిక వేధింపులకు గురి చేయడమే కాకుండా వికలాంగుల సంక్షేమాన్ని ఏర్పాటు చేస్తామని ప్రమాణం చేసిన ప్రభుత్వం వికలాంగుల సమాజాన్ని పూర్తిగా విడమర్చిందని దేశవ్యాప్తంగా వికలాంగులను చిన్నచూపు చూసిన ప్రభుత్వాలు ఏమైనా ఉన్నాయంటే అది కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వాలేనని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అవుట్సోర్సింగ్ పార్ట్ టైం కాంట్రాక్ట్ అధ్యాపకులకు పెంచవలసిన జీతాలను ఇప్పటికీ పెంచకపోవడం చాలీచాలని జీతాలతో ఆయా ఉద్యోగులు ఎంతో వేదన పడుతున్నారని తెలిపారు.ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వ కార్యాలయాలకు మంజూరు చేస్తున్న నిధులన్నీ దారి మళ్లించబడుతున్నాయని తెలిపారు.ప్రభుత్వ సోమ్మంత అధికారిక కార్యక్రమాలకు ఎక్కువగా ఖర్చుచేయబడుతుందని తెలిపారు.ఆశా వర్కర్లు,మున్సిపల్ శాఖ కార్మికులు జీవితాలను కొనసాగించడం ఎంతో భారంగా మారిపోతుందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన సమస్యలన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లోనే పెరిగిపోతూ ఉంటుండగా సమస్యలు పరిష్కరించాలని దీర్ఘకాలిక సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టి ప్రజలకు మేలు చేయాలని కోరుతూ నిరసనలు తెలుపుతున్న కార్మికులను ధర్నాలు చేస్తున్న ఉద్యోగులను రక్షణ కల్పించండి అంటూ ఉద్యమాలు చేస్తున్న విద్యార్థి నిరుద్యోగ ఉద్యమకారులు ఉద్యోగులను ఎక్కడికి అక్కడ అణచివేసే ప్రయత్నాలు చేయకుండా చాలా కాలంగా పేరుకుపోతున్న సమస్యలను పరిష్కరిద్దామని ప్రయత్నాలు ముమ్మరం చేయడం లేదన్నారు.మొదటగా ఆర్టీసీ ఉద్యోగ కార్మికుల ప్రాణాలు పోకుండా కాపాడాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని గుర్తు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నపాటుగా రంగంలోనికి దిగితే తప్ప ఆర్టీసీ కార్మికులు సమ్మెను విరమించేలా లేరని స్పష్టం చేశారు.

## కేయూలో కారుణ్య నియామకం



**కాకతీయ యూనివర్సిటీ /జై భీమ్ న్యూస్ :**

హనంకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఆఫీస్ సబార్డినేట్గా విధులు నిర్వహిస్తూ 2024 జనవరిలో పరమపదించిన కె. మధుసూదన్ కుమారుడు కె.వి.ఆర్.ఎస్. తేజా ను, క్లర్క్ కం టైపిస్ట్ గా కారుణ్య నియామకం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తేజా కు విశ్వవిద్యాలయ పబ్లికేషన్, స్టోర్స్ అండ్ ఈ-ప్రోక్యుర్మెంట్ సెల్ లో పోస్టింగ్ ఇవ్వబడింది. ఈ సందర్భంగా డిప్యూటీ రిజిస్ట్రార్ పంజాల శ్రీధర్, పర్యవేక్షకుడు కే.శ్రీనివాస్ పలువురు బోధనేతర సిబ్బంది కె.వి.ఆర్.ఎస్. తేజా కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూపాలపల్లి జిల్లాలో మహిళపై దాడి - నిందితుడు అరెస్ట్




**భూపాలపల్లి, 24 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

లిఫ్ట్ ఇచ్చి మహిళపై అఘాయిత్యానికి యత్నించి, అనంతరం దొంగతనానికి పాల్పడిన నిందితుడిని భూపాలపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కుషీనగర్ జిల్లాకు చెందిన అమర్జిత్ సింగ్ (33) వరికోత యంత్ర డ్రైవర్గా పనిచేస్తూ వివిధ రాష్ట్రాల్లో సంచరిస్తూ ఉండేవాడు. ఈ నెల 18న జమ్మికుంట రైల్వే స్టేషన్కు చేరుకున్న అతడు మద్యం సేవించిన అనంతరం వైన్ షాప్ ముందు నిలిపి ఉన్న మోటార్ సైకిల్ను దొంగిలించి, టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామం వైపు బయలుదేరాడు. అదే రోజు రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో రాఘవరెడ్డిపేట సెంటర్ వద్ద లిఫ్ట్ కోసం ఎదురు చూస్తున్న ఒక మహిళను తన బండిపై ఎక్కించుకొని ఆరేపల్లి వైపు తీసుకెళ్లాడు. నిర్మానుష్య ప్రాంతంలో వాహనం ఆపి ఆమెపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అనంతరం బలవంతంగా లైంగిక దాడికి ప్రయత్నించగా బాధితురాలు ప్రతిఘటించడంతో ఆమె హ్యాండ్బ్యాగ్ను దొంగిలించి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, డీఎస్పీ సంపత్ రావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఏప్రిల్ 22న చిట్యాల పరిధిలోని కైలాపూర్ సబ్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీల సమయంలో పారిపోవడానికి ప్రయత్నించిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి దొంగిలించిన మోటార్ సైకిల్తో పాటు బాధితురాలి వస్తువులను స్వాధీనం చేసుకుని, అతడిని రిమాండ్కు తరలించినట్లు చిట్యాల సీఐ డి. మల్లేశ్ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టేకుమట్ల ఎస్ఐ అమూల్య, సిబ్బంది మహేందర్, రామకృష్ణలను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ అభినందించారు. మహిళా భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యమని, మహిళలు అపరిచితులను నమ్మకుండా వీలైనంతవరకు ప్రజా రవాణా వినియోగించాలని పోలీసులు సూచించారు.

## రైతు భరోసా లేక బోనస్.. ఏదో ఒకటి ఎంచుకోవాలి: చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**రైతుల కోసం అమలు చేస్తున్న బహుళ పథకాల వల్ల నిధుల నిర్వహణ కష్టంగా మారిందన్న గుత్తా**

**దీని వల్ల రైతుల్లో అసంతృప్తి పెరుగుతోందని వ్యాఖ్య**

**కేవలం బోనస్ కోసమే రూ. 2 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందన్న గుత్తా**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణ రైతు సంక్షేమ పథకాలపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న బహుళ పథకాల వల్ల నిధుల నిర్వహణ కష్టతరమవుతోందని, దీనివల్ల రైతుల్లో అసంతృప్తి పెరుగుతోందని గుత్తా సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రైతు భరోసాతో పాటు పంటలకు బోనస్ ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై మోయలేని భారం పడుతోందని పేర్కొన్నారు. కేవలం బోనస్ కోసమే సుమారు రూ. 2 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందని గుర్తు చేశారు. ఒకవైపు రైతు భరోసా నిధులు అందలేదని రైతులు అసంతృప్తితో ఉన్నారని, మరోవైపు పథకాల అమలులో జాప్యం జరుగుతోందని వ్యాఖ్యానించారు. రైతు భరోసా లేదా పంటల బోనస్.. ఈ రెండింటిలో ఏదో ఒకటి ఎంచుకుని దానిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఏదో ఒకదానిపై ప్రభుత్వం త్వరగా స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు.

## జడ్పీ సీఈఓ రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ బరిగెల శివ

**హన్మకొండ, 24 ఎప్రిల్ 2024(జై భీమ్ న్యూస్)**



జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డిని జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ మర్యాదపూర్వకంగా వారి ఛాంబర్లో కలిశారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుని, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవల మెరుగుదల వంటి అంశాలపై చర్చించడంతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని సమాజానికి చేరవేయడంలో మీడియా పాత్ర ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో, సమాజంలో అవగాహన పెంపొందించడంలో మీడియా వంతు కీలకమని పేర్కొన్నారు. అలాగే, పారదర్శకతతో కూడిన పరిపాలనకు మీడియా సహకారం అవసరమని, ప్రజలతో నేరుగా అనుసంధానం కల్పించే వేదికగా మీడియా వ్యవహరించాలని జడ్పీ సీఈఓ రామిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ కూడా సామాజిక బాధ్యతతో వార్తలను అందిస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేస్తామని తెలిపారు. సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగి, భవిష్యత్తులో పరస్పర సహకారంతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

## తెలంగాణలో ఐపీఎస్ అధికారుల భారీ బదిలీలు

**హోం శాఖలో కీలక మార్పులు**

**హైద్రాబాద్, 24 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**




తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పోలీసు విభాగంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్పీఎల్-బీ) విభాగం ద్వారా జారీ చేసిన జీఓ ఆర్టీఈ నెం. 535 ప్రకారం, పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ కొత్త పోస్టింగులు ఇచ్చింది. ఈ బదిలీలు 2026 మే 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఉత్తర్వుల ప్రకారం, డైరెక్టర్ జనరల్ (విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్)గా ఉన్న శిఖా గోయల్ను హోం శాఖ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆమె తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరియు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ డైరెక్టర్గా అదనపు బాధ్యతలు కొనసాగించనున్నారు. అదనపు డీజీపీ (పర్సనల్)గా ఉన్న దేవేంద్ర సింగ్ చౌహాన్ను విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ డీజీగా నియమిస్తూ, శిఖా గోయల్ స్థానంలో బాధ్యతలు అప్పగించారు. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీగా ఉన్న షహ్నావాజ్ ఖాసింను ఐజీపీ మల్టీజోన్-××గా బదిలీ చేసి, అదనంగా ఐజీపీ (పర్సనల్) బాధ్యతలు అప్పగించారు. ఏసీబీ డైరెక్టర్ డా. తరుణ్ జోషిని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్గా నియమించారు. ప్రస్తుత కమిషనర్ సుధీర్ బాబు ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతీని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీగా బదిలీ చేసి, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ డైరెక్టర్తో పాటు ఏసీబీ డైరెక్టర్గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఐజీపీ ఎస్ఐబీ సుమతిని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్గా నియమించారు. ఇంటెలిజెన్స్ విభాగంలో ఐజీపీగా ఉన్న కార్తికేయకు ఎస్ఐబీ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ బదిలీలు రాష్ట్ర పోలీసు వ్యవస్థలో పరిపాలనా సమర్థతను పెంచే దిశగా తీసుకున్న చర్యలుగా అధికారులు పేర్కొంటున్నారు. గవర్నర్ ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు ఈ ఉత్తర్వులను జారీ చేశారు.

# వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పట్టుదల ఫలితం

### వరంగల్ టెక్స్టైల్ పార్క్‌కు కేంద్రం భరోసా

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మరోసారి తన సంకల్పబలం చాటారు. వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ త్వరితగతిన ప్రారంభం అయ్యేలా కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని లోక్‌సభలో రూల్ 377 కింద ప్రస్తావించారు. ప్రధానంగా పార్క్ త్వరితగతిన ప్రారంభం కావడానికి అవసరమైన ఆర్థిక, మౌలిక వసతుల మద్దతు పెంచాలని కేంద్రాన్ని ఎంపీ కోరారు. ప్రధాని మిత్ర పథకం కింద ఈ ప్రాజెక్ట్‌ను ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య వినతిపై స్పందించిన కేంద్ర టెక్స్టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్, ఇప్పటికే రూ.30 కోట్ల తొలి విడత నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. తదుపరి విడత నిధులు అర్హతల ప్రకారం విడుదల చేస్తామని వెల్లడించారు. పరిశ్రమలను ఆకర్షించేందుకు రూ.300 కోట్ల వరకు ఆకర్షణాత్మక ప్రోత్సాహకాలు



అందుబాటులో ఉన్నాయని మంత్రి వివరించారు. పీఎల్ఐ, సమర్థ్ వంటి పథకాల ద్వారా కూడా యూనిట్లు లబ్ధి పొందగలవని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తామని కేంద్రం స్పష్టం చేసింది. అవసరమైన మేరకు అదనపు సహాయం ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపింది. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య నిరంతర అనుసరణతో ఈ ప్రాజెక్ట్ వేగం పెరిగింది. ఈ టెక్స్టైల్ పార్క్ ద్వారా వరంగల్‌లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరగనున్నాయి.



गिरिराज सिंह
GIRIRAJ SINGH

वस्त्र मंत्री
भारत सरकार
MINISTER OF TEXTILES
GOVERNMENT OF INDIA
D.O. No. 01/6/2026-Infrastructure
Dated: 18 April, 2026

Respected Dr. Kadiyam Kavya Ji,
Namaskar,

Please refer to the matter raised by you under Rule 377 regarding enhanced financial and infrastructure support for full operationalisation of Kakatiya Mega Textile Park in Warangal, Telangana (PM MITRA Park, Telangana here after)

2. I have had the matter examined and would like to inform that the Government of India accords high priority to the development of integrated textile infrastructure and promotion of investment across the textile value chain, including in the State of Telangana. The PM MITRA Park, Telangana at Warangal is being developed by the Government of Telangana with active support from the Government of India under the PM MITRA Scheme.

3. Under the scheme, first instalment of Rs. 30 crore has been released to the project as Development Capital Support (DCS). Another tranche of installment will be released to the State Govt. once eligibility criteria for release of 2nd installment are fulfilled. The scheme also envisages a Competitive Incentive Support (CIS) of upto Rs. 300 crore per park as an incentive to manufacturing units to set up early in the park. The incentive is subject to fulfillment of conditions as outlined in detailed scheme guidelines.

4. In addition, this Ministry is also implementing several schemes to promote investment, infrastructure development and skill enhancement in the textile sector. These include the Production Linked Incentive (PLI) Scheme for Man-Made Fibre (MMF) apparel, fabrics and technical textiles and the SAMARTH Scheme for capacity building and skilling of workers. Eligible units may avail benefits under these schemes subject to fulfillment of the prescribed guidelines.

5. The Government remains committed to supporting the growth of the textile sector in Telangana and continue to work in close coordination with the State Government to facilitate infrastructure development, attract investment and generate employment in the PM MITRA Park, Telangana. Any proposals for additional support received from the State Government may be examined in accordance with extant policy and scheme guidelines.

With regards,

Yours sincerely,
(GIRIRAJ SINGH)

Dr. Kadiyam Kavya,
Member of Parliament (Lok Sabha)
403, Narmada Apartments, Dr B.D.Marg, New Delhi-110001.

Office : 'A'-Wing, Ground Floor, Udyog Bhawan, New Delhi-110011
Tel. : 23060582, 23061385, 23063121, Fax : 23063182
E-mail : minister.textiles@gov.in

# అర్హులందరికీ ఇళ్లను మంజూరు చేస్తాం...





### పార్టీలకు అతీతంగా,దళారీల వ్యవస్థ లేకుండా పథకాల అమలు..
### ఈ నెల చివరిలో క్యాంపు కార్యాలయం వేదికగా ఇందిరమ్మ ఇళ్లపై గ్రీవెన్స్...
### ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని..

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 256 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరై అర్హులకు మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కల నిజమవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 2000 మంది లబ్ధిదారులకు రూ.20.80 కోట్లు విడుదల చేసినట్లు, ఇంకా రూ.42.03 కోట్లు మంజూరు కావాల్సి ఉన్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందని, ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనాలు అందిస్తామని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అట్టడుగు వర్గాలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇంటి స్థలం లేని నిరుపేదల కోసం జి ప్లస్ త్రీ విధానంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రభుత్వ భూములను గుర్తించి నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 28న బాలసముద్రంలో గ్రీవెన్స్ నిర్వహించి లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదుపు కలెక్టర్ రవి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్లు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పి.డి.ఎస్.యు. సంపూర్ణ మద్దతు

### పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు
### ఆర్టీసీ డ్రైవర్ శంకర్ ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి, వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
### కార్మిక హక్కుల సాధనకు పోరాటాలే మార్గం, ఆత్మహత్యలు వద్దు

**తేది:24-04-2026 కాకతీయ యూనివర్సిటీ. (జై భీమ్ న్యూస్)**

తవ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం టి.ఎస్.ఆర్.టి.సి. కార్మికులు గత మూడు రోజుల నుండి జరుపుతున్న నిరవధిక సమ్మెకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావు తెలిపారు. అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో పి.డి.ఎస్.యు. కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేయడం వల్లనే నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నాడని, దీనికి రాష్ట్ర ప్రభుత్వాన్ని పూర్తి బాధ్యత వహించలని, మృతిచెందిన శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికులు చేస్తున్న సమ్మె టెంట్ల వద్దకు పోయిన కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ కార్మికుల సమస్యలు న్యాయమైనవి వెంటనే పరిష్కరించాలని చేసిన డిమాండ్ నేడు తప్పుగా ఎందుకు కనిపిస్తుందని ఆయన ప్రశ్నించారు. రకరకాల పేర్లతో కాలయాపన చేస్తూ కార్మికులను మభ్యపరిస్తే నేడు సమ్మెలోకి వెళ్లరని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెలోకి పోవటానికి రాష్ట్ర ప్రజానీకం ప్రయాణాలు అతలాకుతలం కావటానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం అని అన్నారు. సమ్మె నోటీస్ ఇచ్చి 41 రోజులు గడిచిన చర్చలకు పిలవకపోవడం, చర్చలు ఎవరితో జరపాలని రవాణా శాఖ మంత్రి బాధ్యతారాహిత్యం గా మాట్లాడటం సరికాదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం, ప్రైవేటీకరణను ఆపివేయటం, బకాయి వేతనాలు చెల్లించడంతో పాటు వేతనాలు పెంచాలని కార్మికులు చేస్తున్న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలన లో నిన్నటి వరకు విద్యుత్ శాఖ ఉద్యోగులు సమ్మె, నేడు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ పాలన కు నిదర్శనం అని అన్నారు. బేషజాలకు పోకుండా తక్షణమే కార్మికులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని, వారి పోరాటాల్లో విద్యార్థులు క్రియాశీలక భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్-హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ వి.కావ్య,కో-కన్వీనర్ పి.అనూష, రాష్ట్ర నాయకులు దండు వినయ్,బి.బాలకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి అలువాల నరేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ బడుల బలోపేతమే సమాజ బాధ్యత



**వర్ధన్నపేట(జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన "పేరెంట్స్ డే" కార్యక్రమం విద్యపై అవగాహన పెంపొందించే వేదికగా నిలిచింది. గ్రామ సర్పంచ్ చీటూరి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం పౌష్టికాహారంతో కూడిన బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాలు సమర్థంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఉపాధ్యాయుల కొరతతో ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడ్డాయని, ప్రస్తుతం నిపుణులైన ఉపాధ్యాయుల నియామకాలతో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ఆయన చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు కూడా విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారని వివరించారు. ఇంతటి సౌకర్యాలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. 2026 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు కలిసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలపై అధిక వ్యయభారం మోస్తూ ఉండకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను పొందాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీటూరి రాజుతో పాటు ప్రధానోపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమకొండలో ఉచిత నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. విజయలక్ష్మి




**హన్మకొండ, 24 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు హనుమకొండ జిల్లా సమగ్ర శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ (ఐ.ఐ.హెచ్.టి) ద్వారా అభ్యర్థులకు శిక్షణ ఇవ్వబడనుంది. శిక్షణ పూర్తిచేసిన వారికి ధృవపత్రం అందజేయడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించి డిప్లొమా ఇన్ హ్యాండ్‌లూమ్, టెక్స్టైల్ టెక్నాలజీ (డి.హెచ్.టి.టి) కోర్సుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ కోర్సు ద్వారా టెక్స్టైల్ రంగంలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, డిజైన్ (సిఏడి), గార్మెంట్ తయారీ వంటి అంశాలలో శిక్షణ అందిస్తారు. విద్యార్థులకు ప్రతి నెల రూ.2,500/- స్టైపెండ్ ఇవ్వబడుతుండగా, కోర్సు పూర్తయ్యాక ఉపాధి పొందిన వారికి నెలకు సుమారు రూ.5,000/- వరకు వేతనం లభించే అవకాశముందని తెలిపారు. అదనంగా, రూ.4,250/- విలువైన ఉచిత శిక్షణను ప్రభుత్వం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కోర్సుకు కనీస అర్హతగా 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలి. మొత్తం 60 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు మే 15, 2026లోపు దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచించారు. దరఖాస్తులను సంబంధిత జిల్లా కార్యాలయంలో లేదా సూచించిన కేంద్రాల్లో అందజేయవచ్చు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని యువత నైపుణ్యాలను పెంపొందించుకుని మెరుగైన ఉపాధి సాధించాలని అధికారులు కోరుతున్నారు.

# ఎండలో సేవలందిస్తున్న ట్రాఫిక్ సిబ్బందికి తాగునీటి పంపిణీ

**వరంగల్, 24 ఏప్రిల్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



ఎండాకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యం మరియు సురక్షిత సేవల కోసం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. సుజాత ఆధ్వర్యంలో, ట్రాఫిక్ ఏసీపీ టీ. సత్యనారాయణ చేతుల మీదుగా ట్రాఫిక్ సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఎండాకాలంలో విధులు నిర్వహించే సిబ్బంది తగినంత నీరు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు. ఎండ తీవ్రత కారణంగా డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తే అవకాశమున్నందున, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశోధన పత్రాలు, పుస్తకాల ప్రమాణాలు మరింత పెరగాలి

కేయూ వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి





**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

"విశ్వవిద్యాలయాల్లో రూపొందే పరిశోధన పత్రాలు, ప్రచురితమయ్యే పుస్తకాల ప్రమాణాలు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి" అని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం రాజకీయ శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని డాక్టర్ కే. చైతన్య కుమారి తన సిద్ధాంత గ్రంథాన్ని "పబ్లిక్ పాలసీ అండ్ ట్రైబల్ వెల్ఫేర్" పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. ఈ పుస్తకాన్ని ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించి, రచయిత్రిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశోధన అనేది కేవలం డిగ్రీ సాధనకే పరిమితం కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా గిరిజన సంక్షేమం, ప్రజా విధానాల వంటి సమకాలీన అంశాలపై జరిగే అధ్యయనాలు పాలనాపరమైన నిర్ణయాలకు మార్గనిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. పరిశోధకులు తమ అధ్యయనాలను పుస్తకాల రూపంలో ప్రచురించడం ద్వారా విస్తృత పాఠక వర్గానికి చేరువ కావచ్చని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య టి. యాదగిరి రావు, కె యు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, డీన్ సోషల్ సైన్సెస్ ఆచార్య బి. సురేష్ లాల్, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, రాజకీయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకేనేని వెంకట్, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ జి. కృష్ణయ్య, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చలపర్తి గోదాంలో దాడి - రూ.4 లక్షల నగదు అపహరణ




**వరంగల్, 24 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలోని చలపర్తి స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్. డబ్ల్యూ. సి) గోదాంలో టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో దాడి చోటుచేసుకోవడం కలకలం రేపింది. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు చెందిన టాస్క్ ఫోర్స్ టీమ్, సివిల్ సప్లైస్ డీఎం, టెక్నికల్ సిబ్బంది కలిసి గోదాంను పరిశీలించగా పలు అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో భాగంగా గోదాంలో నిల్వ ఉంచిన బియ్యంలో నాణ్యతలేమి గుర్తించబడింది. అనేక బస్తాలను 'జాక్ రిజెక్ట్'గా ప్రకటించారు. అంతేకాకుండా సుమారు 100 క్వింటాళ్ల బియ్యం లోటు ఉన్నట్లు గుర్తించడం మరింత సంచలనానికి దారితీసింది. ఈ బియ్యం విలువ సుమారు రూ.4,00,000 వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ తనిఖీలు జరుగుతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడి గోదాంలో ఉన్న నగదును అపహరించినట్లు సమాచారం. ఈ ఘటనతో అక్కడ ఉన్న అధికారులు, సిబ్బంది ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై ఎస్.డబ్ల్యూ.సి చలపర్తి మేనేజర్ శ్రీమతి స్నేహ, జూనియర్ అసిస్టెంట్ శ్రీ క్రాంతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడి చేసిన వ్యక్తులు ఎవరు, వారి ఉద్దేశం ఏమిటి అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇక గోదాంలో భద్రతా లోపాలు, నిర్వహణలో ఉన్న నిర్లక్ష్యం పై కూడా ఉన్నతాధికారులు దృష్టి సారించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, సంబంధిత శాఖల పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పింగిళి మహిళా కళాశాల జాబ్ మేళాకు విశేష స్పందన - 45 మందికి ఉద్యోగాలు





**హన్మకొండ, 24 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాల (ఆటోనోమస్), హనుమకొండలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు వివిధ కళాశాలల నుంచి సుమారు 290 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హాజరైన విద్యార్థుల్లో 80 మందిని షార్ట్‌లిస్ట్ చేయగా, అందులో 45 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు లభించాయని వెల్లడించారు. ముఖ్యంగా ఎంపికైన వారిలో 27 మంది పింగిళి కళాశాల విద్యార్థులే ఉండటం గర్వకారణమని అన్నారు. ఇంకా రెండో, మూడో దశలో జరిగే ఎంపికల్లో మరొక 70 మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. ఈ జాబ్ మేళాలో పేటిఎం, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్, హెటిరో వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని, వివిధ పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశాయని మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రాకేష్ తెలిపారు. టి.ఎస్.కే.సి కోఆర్డినేటర్ పి.డి. సుజాత, మెంటార్ రఫీ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. ఎం. అరుణ, వివిధ విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇలాంటి అవకాశాలు కల్పించిన కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశానికి కులమే అతి పెద్ద జబ్బు

## కుల నిర్మూలన కోసం జరిగే కృషిలో కెవిపిఎస్ అభినందనీయం
## హిందూ మత సమ్మేళనాలలో మనుషులంతా సమానులేనని చెప్పగలరా?

**హనుమకొండ, 24/ఏప్రిల్ /2026 (జై భీమ్ న్యూస్)**

78 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ప్రజల మధ్య కులమత వైశమ్యాలు కొనసాగడం విచారకరమని,దేశానికి అతి పెద్ద జబ్బు కులమేనని ఆ కుల సమస్యను చేదించకుండా భారతదేశం సర్వతో ముఖ అభివృద్ధి చెందటం అసాధ్యమని కుల నిర్మూలన కోసం కేవీపీఎస్ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు అన్నారు.గురువారం హనుమకొండ కాళోజి జంక్షన్ నక్కలగుట్ట వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కుల,మత పరమైన గౌరవాలు అవమానాలు ఇంకా ఎంతకాలం కొనసాగ వద్దంటూ సాటి మనుషులంతా నాతో సమానమనే సమానత్వ భావనను పెంపొందించాలని పిలుపునిచ్చారు కులరహిత సమానత్వసమాజాన్ని నిర్మించే కృషి ని యువతరం చేపట్టాలని పిలునిచ్చారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా పాటిస్తూ కేవిపిఎస్ కులరహిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు.కుల రహిత సమాజాన్ని భారత రాజ్యాంగమే ఆకాంక్షించిందని కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన అన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని కులం మన దేశంలో ఉందన్నారు కులపరమైన గౌరవాలు అవమానాలు కొనసాగిస్తూ సాటి మనిషిని మనిషిగా చూడలేని నీచపు సంస్కృతి కులంలో దాగి ఉందని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో కులాల వారిగా పండుగలు ఉత్సవాలు నిర్వహించబడుతూ కులాలను స్థిరీకరించే కృషి జరుగుతుందన్నారు.అనేక దేశాలు ఆధునిక పద్ధతులలో జీవనం కొనసాగిస్తుంటే మనదేశంలో మాత్రం నేటికీ కులం మతం పేరిట సాటి మనుషులను మనిషిగా గౌరవించని పరిస్థితి నెలకొందన్నారు వేల సంవత్సరాల మనుస్మృతి భావజాలం ప్రజల మెదలలో నరనరానా ఇమిడిపోయిందన్నారు.కుల రహిత సమాజం ద్వారా మాత్రమే భారతీయ సమాజం పురోభివృద్ధి చెందుతుందని చెప్పారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ గణాంకాల ప్రకారమే దేశవ్యాప్తంగా నెలకు 10000 చొప్పున దళితులపై దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు.ఈ దౌర్జన్యాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు పైగా వాటిని ప్రోత్సహించే విధంగా బిజెపి విధానాలు ఉన్నాయని చెప్పారు.పుట్టుకతో వచ్చే కులం కులవివక్ష అంటరానితనం కొనసాగుతూ మతం మారారనే పేరుతో దళితులకు ఎస్సి హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు రావడం దళితులపై ముప్పేట దాడి చేయడమేనని అన్నారు మతకోణంలో తీర్పులు రావడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు రాజ్యాంగంలోని 25 ఆర్టికల్ 15 ఆర్టికల్ ను ఈ తీర్పు అవమానిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ) బెంచ్ కి వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలని అన్నారు. హిందూ మత సమ్మేళనాలు నిర్వహించేవారు అన్ని కులాలు సమానమేనని మనుషులంతా సమానమేనని కుల వివక్ష అంటరానితనాన్ని అరికట్టడానికి కృషి చేయాలని పిలుపునిస్తారా అని ప్రశ్నించారు కులపరమైన దాడులు దౌర్జన్యాలు చేసే సంస్కృతి నుంచి మనుషులంతా సమానమైన అని చాటి చెప్పడానికి ఆ సమ్మేళనాల్లో ప్రబోధిస్తారా అని ప్రశ్నించారు విద్వేషాలు నింపడానికి ఆధిపత్య అగ్రకుల భావజాలాలను వెదజల్లడానికి హిందూ మత సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందన్నారు మీకు ఏమైనా చిత్తశుద్ధి ఉంటే మతం ఒక్కటే ఉండాలి అని కోరుకునే ప్రతి ఒక్కరు దేశంలో కులం ఒక్కటే ఉండాలని కోరుకునే దమ్ముంది చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు ఏప్రిల్ 26న రాష్ట్రస్థాయి కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేవీపీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ.. నేటికీ కులవివక్ష అంటరానితనం కొనసాగటం విచారకరమన్నారు.ఇటీవల కాలంలో 143 కుల దురహంకార హత్యలు జరిగాయాన్నారు వీడిసిల పేరిట సాంఘిక బహిష్కరణలు దళితులపై దాడులు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని వీటిని అరికట్టడానికి ఉన్న చట్టాలు నీరుగార్చబడుతున్నాయని చెప్పారు.ప్రభుత్వాలు కులాలను ఓటు బ్యాంకుగా మార్చుకొని కులపరమైన దౌర్జన్యాలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నదని చెప్పారు హిందువులందరూ బంధువులు అని చెప్పే సంఘాలు గెంటేశా పశువులు సైతం ప్రేమించే గుణం ఉన్నవారు మనిషిని మాత్రమే హీనంగా చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ,సిఐటియు జిల్లా కోశాధికారి బోట్ల చక్రపాణి, మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు అంకేశ్వర రామ్ చందర్, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజు రాములు,దొగ్గ్యాలతిరుపతి, ఐద్వ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎల్ దీప, అధ్యక్షులు మాండవ రాజ్ రమాదేవి, కుల మతాంతర వివాహాల వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి చిట్యాల బాబు, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు తుపాకుల సుధాకర్ యాసబాబు, సిఐటియు జిల్లా నాయకులు కారు ఉపేందర్, మంద మల్లేశం కె వి పేస్ జిల్లా ఆఫీస్ బేరర్స్, దూడపాక రాజేందర్ మూడుసునారాయణ, గడ్డం అశోక్, గాదె రమేష్, దానబోయిన రాంబాబు, రేణిగుంట్ల చందర్ ,సిరిమల్ల సుభద్ర, ఎండి రజియా, కల్పన, విమల,నకరికంటి సుకర్ణ, దాసరి నరేష్, గుర్రం రమేష్, నేతకాని భారతి, సౌజన్య ప్రవళిక, రాజు,అనిల్ సంపత్ , ఉప్పలయ్య,రవీందర్ ,కుమార్ సమ్మయ్య,స్రవంతి ఉమారాణి మమత, తో పాటు 200 మంది కోలాట పాట నృత్యం డప్పు కళాకారులు పాల్గొన్నారు. ఈ యొక్క కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల సభకు మహనీయుల వేషధారణలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి గా చిన్నారులు ఎంతో ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి.




# నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

అదనపు కలెక్టర్ ఎన్. రవి

**హన్మకొండ, 24 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీమ్ (నాట్స్) ను సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ మరియు ఐటీఐ ప్రిన్సిపల్స్‌తో జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అప్రెంటిస్షిప్ శిక్షణ ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలను సులభంగా పొందవచ్చున్నారు. ఈ స్కీమ్‌లో భాగంగా శిక్షణ పొందుతున్న వారికి కేంద్ర ప్రభుత్వం నెలకు సుమారు రూ. 4,000 వరకు స్టైపెండ్ అందిస్తుందని తెలిపారు. జిల్లాలోని అన్ని డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యాసంస్థలు తప్పనిసరిగా ఈ స్కీమ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, విద్యార్థులు కూడా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా డిగ్రీ, పాలిటెక్నిక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మరియు ఇటీవలే పూర్తి చేసిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీమ్ చెన్నై డైరెక్టర్ విజయ్ శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, జిల్లా రవాణాశాఖ అధికారి వేణుగోపాల్‌తో పాటు వివిధ కళాశాలల

# భక్తిరసంతో నిండిన భద్రకాళీ బ్రహ్మోత్సవాలు





**ఆరవ రోజు విశేషాలు ఆకట్టుకున్నాయి**

**వరంగల్, 24 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

శ్రీ భద్రకాళీ దేవాలయంలో జరుగుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం ఆరవ రోజుకు చేరుకొని భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగాయి. ఉదయం గం. 4.00లకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించి, అనంతరం చతుస్థానార్చన చేశారు. తదుపరి వల్లకీ సేవ నిర్వహించగా, సాయంత్రం శేషవాహన సేవలో అమ్మవారిని పల్లకిపై ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పల్లకిలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించిన భక్తులకు సమస్త భోగాలు లభిస్తాయని, శేషవాహనంపై దర్శనం పొందిన వారికి కుండలినీ శక్తి జాగృతమై సకల సిద్ధులు కలుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా భారీగా భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇదే రోజున విద్యారణ్య జయంతిని పురస్కరించుకొని ప్రధాన రహదారి కూడలిలోని శ్రీ విద్యారణ్య స్వామి విగ్రహానికి పుష్పమాల సమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. కాకతీయ సామ్రాజ్యం పతనానంతరం హిందూ ధర్మ పునరుజ్జీవనానికి విద్యారణ్య స్వామి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించారు. హరిహర, బుక్కరాయల ద్వారా విజయనగర సామ్రాజ్య స్థాపనలో ఆయన పాత్రను విశేషంగా వివరించారు. శృంగేరి శ్రీ శారదా పీఠాన్ని మహాసంస్థానంగా తీర్చిదిద్దిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. గురువారం బ్రహ్మోత్సవాలకు కమ్మసేవా సంఘం, వరంగల్ వారు ఉభయదాతలుగా వ్యవహరించారు. సంఘ అధ్యక్షుడు రావిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ధర్మకర్త నార్ల సుగుణ, డా. పాతూరి విష్ణుప్రియారావు, డా. ఉషబాల తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగవరపు శ్రీరామకృష్ణ ప్రసాద్, పూర్వ అధ్యక్షులు, ఇతర ప్రముఖులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ భక్తుల ప్రశంసలను అందుకుంది. సాయంకాలం శేషవాహన సేవను కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరుపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ భక్తి, సంప్రదాయం, వైభవంతో కొనసాగుతున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు.



# హసన్ పర్తి మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**రైతులకు మద్దతు, న్యాయమైన ధరల కోసం ప్రభుత్వం ముందడుగు**





**హసన్‌పర్తి, 24 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి, పెంబర్తి గ్రామాల్లో రైతులకు మేలు చేసే విధంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను ఐకెపి/సెర్ప్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించడం రైతుల్లో ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు ఇకపై దళారుల చేతుల్లో మోసపోవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నేరుగా తమ పంటను విక్రయించి సరైన ధర పొందవచ్చని తెలిపారు. రైతుల కష్టానికి గౌరవం ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తున్నదని పేర్కొన్నారు. ఇది రైతులకు ఆర్థికంగా బలాన్నిచ్చే చర్యగా భావిస్తున్నారు. ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి మాట్లాడుతూ రైతులు తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడం ద్వారా మధ్యవర్తుల ప్రభావం లేకుండా పూర్తి లాభం పొందవచ్చని అన్నారు. రైతుల శ్రమకు తగిన విలువ దక్కాలంటే ప్రభుత్వ వ్యవస్థను వినియోగించుకోవడం అత్యంత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్, పెంబర్తి సర్పంచ్ తాళ్లపెల్లి కుమారస్వామి, గంటూర్‌పల్లి సర్పంచ్ రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఎంపీవో కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, ఏఈఓ శైలజ, బందెల సుమన్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు దుర్గం అనురాధ, నరహరి, పంచాయతీ కార్యదర్శులు హేమలత, ఆలోత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, రామంచ దయాకర్, మదన్ గౌడ్, తాళ్లపెల్లి రమేష్, జోర్క పూల, బండ చంటి రెడ్డి, చిర్ర విజయ్ కుమార్, ముంజ సంతోష్, సౌరం సుమలత, సాంబయ్య, మాచర్ల మహేందర్ పాల్గొన్నారు. ఉప సర్పంచులు దీపిక, కాందారి ప్రదీప్, గ్రామ సంఘాల ప్రతినిధులు తాళ్లపెల్లి రమ, ముంజ అనిత, ముంజ శిరీష, ముంజ రాధిక, ఆకుల విజయ, ఆకుల రజిత, బుర్ర ప్రవల్లిక తదితరులు హాజరయ్యారు. మడిపల్లి కావేరి గ్రామైక్య సంఘం, పెంబర్తి తులసి గ్రామైక్య సంఘం సభ్యులు, వార్డు సభ్యులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు లావణ్య, సవిత, భారతి, జయ, హైమావతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కొనుగోలు కేంద్రాల ప్రారంభంతో రైతులకు సమీపంలోనే ధాన్యం విక్రయించే సౌకర్యం లభించడం మాత్రమే కాకుండా, దళారులపై ఆధారపడకుండా న్యాయమైన ధరలు పొందే మార్గం సుగమమైందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రుద్రంగిలో పోలీస్ స్టేషన్‌కు శంకుస్థాపన

**వేములవాడలో డీజీపీ ప్రత్యేక పూజలు**



**వేములవాడ, 24 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తామని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో రూ.2.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన పోలీస్ స్టేషన్ భవనానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో మావోయిజం పూర్తిగా తగ్గుముఖం పట్టిందని, ప్రజలే కేంద్రంగా సేవలు అందించేలా పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం 'అరైవ్.. అలైవ్' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వేములవాడలో ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్లు, భీమారంలో కొత్త పోలీస్ స్టేషన్ మంజూరుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు రూ.150 కోట్లతో కొనసాగుతున్నాయని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటూ జిల్లాలో డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు రుద్రంగి పోలీస్ స్టేషన్ అవసరమని తెలిపారు. మహాశివరాత్రి జాతరను ప్రశాంతంగా నిర్వహించామని చెప్పారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ రుద్రంగిలో నేర నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, 'నో హెల్మెట్-- నో ఎంట్రీ' నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, ఏఎస్పీ చంద్రయ్య, ఆర్డీవో రాధాబాయి, డీఎస్పీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీజీపీ బి. శివధర్ రెడ్డి వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు శేషవస్త్రం, ప్రసాదం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట

**2011 మిలియన్ మార్చ్ కేసులను కొట్టివేసిన హైకోర్టు**

**ట్యాంక్‌బండ్‌పై నాడు నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్తత**

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై కేసు నమోదు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2011లో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌కు సంబంధించి నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. నాడు ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో వీరికి ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం వారిపై నమోదైన కేసులను కొట్టివేసింది.

# అభివృద్ధిలో రాజీ లేదు - ఎమ్మెల్యే నాయిని

**వరంగల్ పశ్చిమలో రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన దశలవారీగా పనులు వేగవంతం..**





**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నికల సమయంలో తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. 50వ డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్, శ్రీరామ్ కాలనీలలో సుమారు రూ.1.50 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముందు స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీలో ప్రజా ప్రతినిధులు, స్థానికులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, గత 15 ఏళ్లుగా ఎదురైన మౌలిక సదుపాయాల లోపాలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ఎ, బి , సి కేటగిరీలుగా విభజించి అమలు చేస్తున్నామని, అందులో ఏ , బి కేటగిరీ పనులు దాదాపు పూర్తి దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి, వచ్చే ఎన్నికల నాటికి అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ అభివృద్ధి, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, మిషన్ కాకతీయ ద్వారా నీటి వనరుల పునరుద్ధరణ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం వంటి పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. అలాగే సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం విస్తృతంగా నిధులు కేటాయిస్తోందన్నారు.పనిచేసే నాయకులను గుర్తించి ఓటు వేయాలని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్,డివిజన్ అధ్యక్షులు అఫ్సర్,కాలోని ప్రజలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ పరిధిలో ఈనెల 24, 25న జరిగే డిగ్రీ పరీక్షలు వాయిదా




ఆర్టీసీ బస్సుల బంద్ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో , (ఏప్రిల్ 24, 25) న నిర్వహించాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు, వాటి కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని, మిగతా పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు.

# హెచ్‌సీఏ అక్రమాలపై హైకోర్టు సీరియస్.. సిట్ దర్యాప్తునకు ఆదేశం

**సీబీసీఐడీలోని సిట్‌తో విచారణ జరపాలని స్పష్టం**

**జస్టిస్ నవీన్‌రావు పర్యవేక్షణలో హెచ్‌సీఏ పాలన**

**అవినీతి జరిగితే కోర్టులు జోక్యం చేసుకుంటాయని వ్యాఖ్య**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**




హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)లో చోటుచేసుకున్న అవకతవకలపై తెలంగాణ హైకోర్టు దర్యాప్తునకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై సీబీసీఐడీ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇకపై హెచ్‌సీఏ కార్యకలాపాలను జస్టిస్ నవీన్‌రావు నేతృత్వంలోని అపెక్స్ కౌన్సిల్ పర్యవేక్షించాలని తన ఆదేశాల్లో పేర్కొంది. హెచ్‌సీఏలో జరుగుతున్న అక్రమాలపై సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ నగేష్ భీమపాక కీలక వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీఏకు స్వయం ప్రతిపత్తి ఉన్నంత మాత్రాన న్యాయవ్యవస్థ పరిధి నుంచి తప్పించుకోలేదని తేల్చి చెప్పారు. అవినీతి, అక్రమాలు జరిగినప్పుడు పారదర్శకత కోసం కోర్టులు కచ్చితంగా జోక్యం చేసుకుంటాయని ఆయన పేర్కొన్నారు. దర్యాప్తునకు హెచ్‌సీఏ అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలతో హైదరాబాద్ క్రికెట్ సంఘంలోని వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అర్వపల్లి గ్రామ సభలో మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలపై అవగాహన సదస్సు






**హన్మకొండ జిల్లా/ హాసన్ పర్తి, 24 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

హాసన్ పర్తి మండలంలోని అర్వపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పనికి ఆహార పథకం పని ప్రదేశంలో మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలనతో పాటు బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సభకు గ్రామ సర్పంచ్ అంబాల ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఎఫ్ఎంఎం మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో వివిధ రూపాల్లో జరుగుతున్న మానవ అక్రమ రవాణా ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉద్యోగాలు, సినిమా అవకాశాల పేరుతో మోసాలు చేసి, మత్తు పదార్థాలతో మభ్యపెట్టి వ్యక్తులను ఇతర ప్రాంతాలకు తరలించి అవయవాల దోపిడీ, లైంగిక దోపిడీ వంటి నేరాలకు పాల్పడుతున్న ముఠాల గురించి వివరించారు. గ్రామ సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై చట్టపరమైన నిబంధనలను వివరించారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం జరిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్వపల్లి గ్రామాన్ని ఆదర్శ, సురక్షిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 100, 112, 181, 1098, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లకు సంప్రదించి ఉచిత సహాయం పొందాలని సూచించారు. ఐసీపీఎస్ సోషల్ వర్కర్ సునీత, షేర్ ఎన్జీవో ప్రతినిధి జమున గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ తబాసుమ్, ఉపసర్పంచ్ అఖిల్, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు రాధిక, ఆశా కార్యకర్త కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ సునీత తదితరులు పాల్గొన్నారు. సుమారు 150 మంది గ్రామ ప్రజలు హాజరయ్యారు. గ్రామ పరిపాలనకు సంబంధించిన దరఖాస్తులపై కూడా సమావేశంలో చర్చించి, పలు అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. పనికి ఆహార పథకం కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలో 16 మంది సభ్యులతో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటుచేసి సమావేశాన్ని ముగించారు.

# ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ చర్చలు ఫలప్రదం..

తెలంగాణలో రేపటి నుంచి రోడ్డెక్కనున్న బస్సులు!
సమ్మె విరమించేందుకు కార్మిక సంఘాల అంగీకారం
శనివారం ఉదయం నుంచి యథావిధిగా బస్సు సర్వీసులు
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన భేటీ
అధికారికంగా వెలువడనున్న ప్రకటన

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మెకు తెరపడనుంది. ప్రభుత్వంతో ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు జరిపిన చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. దీంతో సమ్మెను విరమిస్తున్నట్లు జేఏసీ నేతలు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే, శనివారం ఉదయం మొదటి షిఫ్ట్ నుంచే ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కనున్నాయి. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రుల బృందం ఆర్టీసీ జేఏసీ నేతలతో సమావేశమైంది. ఈ భేటీలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వేతనాలు, పెన్షన్లు, ఇతర ప్రధాన డిమాండ్లపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. జేఏసీ నేతలు ప్రస్తావించిన అంశాలపై మంత్రుల బృందం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ హామీతో జేఏసీ నేతలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సానుకూల పరిణామంతో ఆర్టీసీ సేవలు తిరిగి సాధారణ స్థితికి రావడానికి మార్గం సుగమమైంది. సమ్మె విరమణ వార్తతో ప్రయాణికులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఏప్రిల్ 26న ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మరియు జయంతి

**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

ఏప్రిల్ 26 ఆదివారం నాడు బెంగళూరు తూర్పు తాలూకా, మహాదేవపుర నియోజకవర్గం, కన్నమంగళ గ్రామం, జ్యోతిబాపులే నగర్‌లో, కర్ణాటక దళిత సంఘర్ష సమితి, జై భీమా గర్జనే సంఘం నేతలు భారతరత్న డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మరియు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు. మహదేవపుర నియోజకవర్గంలోని శిగేహళ్లి గేట్ నుండి జ్యోతిబాపులే నగర్ వరకు, కృత్రిమ ఏనుగు రథంపై అంబేద్కర్ విగ్రహంతో, డప్పు చప్పులతో ఒక భారీ ఊరేగింపు జరుగుతుందని కర్ణాటక దళిత సంఘర్ష్ సమితి, జై భీమా గర్జనే రాష్ట్ర అధ్యక్షుడు బి. ఎన్. నారాయణస్వామి శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి అరవింద్ లింబావళి, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ నాయుడు, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులతో పాటు రాయచూరు, బీజాపూర్, కొప్పల్, శివమొగ్గ, బళ్లారి, కోలార్, బెంగళూరు రూరల్, తుమకూరు, బెంగళూరు నగరం మరియు అనేక ఇతర జిల్లాల నుండి వేలాది మంది కార్యకర్తలు పాల్గొంటారు. విగ్రహావిష్కరణ అనంతరం ఒక భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు, బహిరంగ సభకు విచ్చేయనున్న వేలాది మందికి భోజన, పానీయ ఏర్పాట్లు చేస్తున్నారని. ప్రజలు మరియు భీమా సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి.ఎన్. నారాయణస్వామి విజ్ఞప్తి చేశారు. తరువాత, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు షిగేహళ్లి మునియల్లప్ప మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి వేడుకలను మరియు విగ్రహావిష్కరణను అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటున్నామని అన్నారు. అంబేద్కర్ మనల్ని విడిచి వెళ్ళినప్పటికీ, దేశానికి రాజ్యాంగాన్ని అందించడం ద్వారా ఆయన భారతీయుల జీవితాలపై చెరగని ముద్ర వేశారు. మన దేశంలో ప్రబలంగా ఉన్న సామాజిక అసమానత, అంటరానితనం, మూఢనమ్మకాలు మరియు దుష్ట శక్తులకు వ్యతిరేకంగా మొట్టమొదట గళం విప్పినది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. సమాన సమాజ నిర్మాణం కోసం భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించిన బుద్ధుడు, బసవ, పెరియార్, షాహు మహారాజ్ మరియు జ్యోతిబాఫూలే వంటి గొప్ప సంఘ సంస్కర్తల సూత్రాలు, ఆదర్శాల ఆధారంగా కర్ణాటక దళిత సంఘర్ష సమితి సుమారు 35 సంవత్సరాలుగా జై భీమా గర్జనే పోరాటాలను కొనసాగిస్తోందని షిగేహళ్లి మునియల్లప్ప అన్నారు. అంబేద్కర్ నిర్దేశించిన విద్య, సంఘటన మరియు పోరాట సూత్రాల ప్రకారం కూడా ఈ పోరాటాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మరియు అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొనే భీమా సోదరులు కూడా ఆయన సూత్రాలు, ఆదర్శాల ప్రకారమే నడుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మంజుల, కోశాధికారి ఆర్.మూర్తి, సంస్థ సమన్వయకర్తలు రామప్ప, ఈరన్న రాయచూర్, కెంచప్ప నాయికోడి బీజాపూర్, గులాబ్ జాన్, రామాచారి, కుమార్, కోరగెరె చంద్రు, తదితరులు పాల్గొన్నారు.





# హైదరాబాద్‌లో నకిలీ టీ పొడి తయారీ ముఠా గుట్టురట్టు చేసిన హెచ్ -ఫాస్ట్ బృందం

హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున నకిలీ టీ పొడి కల్తీ జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో, హెచ్- ఫాస్ట్ (హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్) నగరవ్యాప్తంగా 15 ప్రాంతాల్లో ఏకకాలంలో ఆకస్మిక దాడులు నిర్వహించింది.



**హైదరాబాద్ 24/ఏప్రిల్/2026 (జై భీమ్ న్యూస్)**

కల్తీ టీ పొడిని తయారుచేస్తూ, విక్రయిస్తున్న తయారీ కేంద్రాలే లక్ష్యంగా సాగిన ఈ ఆపరేషన్‌లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అధిక లాభాల కోసం నిందితులు తక్కువ నాణ్యత గల టీ పొడికి కృత్రిమ రంగులు (సింతేటిక్ కలర్స్ ), గడువు ముగిసిన ముడి పదార్థాలను కలిపి వినియోగదారుల ఆరోగ్యంతో.చెలగాటమాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కల్తీ పొడిని రోడ్డు పక్కన ఉండే టీ స్టాళ్లతో పాటు కొన్ని ప్రముఖ విక్రయశాలలకు కూడా సరఫరా చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న పది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో కొంపల్లికి చెందిన పరేశ్ రాజన్ (రంగుల సరఫరాదారు), పెట్లాబుర్జుకు చెందిన సంజు అలియాస్ పతి (రంగులు కలిపే వ్యక్తి), ముషీరాబాద్‌కు చెందిన సతీష్, బౌయిన్ పల్లికి చెందిన నవీన్, ఆసిఫ్ నగర్ కు చెందిన నరసింహ (250 గ్రాముల ఇల్లీగల్ ప్యాకెట్ల తయారీదారు), రాజేంద్రనగర్ కు చెందిన చున్నిలాల్ చౌదరి, బోరబండకు చెందిన నరసింహులు, పెట్లాబుర్జుకు చెందిన రాజేష్, బీదర్‌కు చెందిన రవీందర్ మరియు మల్లేపల్లికి చెందిన వసీం ఉన్నారు. వీరంతా రంగులు కలపడం, ప్యాకేజింగ్ మరియు సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు నిర్ధారించారు. విచారణ వివరాల ప్రకారం, నిందితులు కోల్‌కతా, కేరళ మరియు అస్సాం వంటి రాష్ట్రాల నుండి తక్కువ నాణ్యత గల టీ పొడిని సేకరించి, దానికి ఆకర్షణీయమైన రంగు రావడానికి (సన్‌సెట్ ఎల్లో ఫ్ సి ఫ్ ),(టార్ట్రాజైన్ ) వంటి హానికరమైన రంగులతో పాటు బెల్లం పాకం, వాడేసిన టీ పొడి మరియు ఎక్స్‌పైరీ అయిన టీ పొడిని కలుపుతున్నారు. ఈ హానికరమైన మిశ్రమాలను ప్రసిద్ధ బ్రాండ్ల పేరుతో రీ-ప్యాకేజింగ్ చేసి మార్కెట్లోకి వదులుతున్నారు. ఇటువంటి కల్తీ టీ పొడి సేవించడం వల్ల కడుపు సంబంధిత వ్యాధులు, అలర్జీలు మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ దాడుల్లో సుమారు 3,000 కిలోల కల్తీ టీ పొడి, 1500 కిలోల ఎక్స్‌పైరీ టీ పొడి, 100 కిలోల బెల్లం మరియు భారీగా కృత్రిమ రంగులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ముఖ్య గమనిక జారీ చేస్తూ, టీ పొడిని కేవలం గుర్తింపు పొందిన విక్రేతల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు. ఆహార కల్తీకి సంబంధించి ఎటువంటి అనుమానం ఉన్నా వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. తయారీదారులు ఆహార భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారతీయ న్యాయ సంహిత (బి న్ ఎస్ ) మరియు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ ప్రకారం కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులను టాస్క్ ఫోర్స్ డీసీపీ శ్రీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఐ.పి.ఎస్. గారి పర్యవేక్షణలో, హెచ్- ఫాస్ట్ ఇన్‌స్పెక్టర్లు ఎన్. రంజిత్ కుమార్ గౌడ్, ఎం. అంజయ్య మరియు వారి బృందం విజయవంతంగా నిర్వహించింది.

# ఆర్‌టీసీ కార్మికుల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

టీయూజేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి





**నర్సంపేట / జై భీమ్ న్యూస్ :**

నర్సంపేటలో కొనసాగుతున్న ఆర్‌టీసీ కార్మికుల సమ్మెకు మద్దతుగా, సమ్మె సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతదేహానికి తుమ్మల ప్రఫుల్ రాం రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చంద్రన్న, రాష్ట్ర టీయూజేఏసీ కళాకారులు రాజేష్, షేక్ శవలి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి పెండ్యాల సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రఫుల్ రాం రెడ్డి మాట్లాడుతూ, ఆర్‌టీసీ కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని, అయితే అలాంటి పోరాటాల్లో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజల మద్దతు ఆర్‌టీసీ కార్మికులకు పూర్తిగా ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్మికులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హక్కులు ఎప్పుడూ పోరాటాల ద్వారానే సాధ్యమవుతాయని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. శంకర్ గౌడ్ కుటుంబానికి సంఘీభావం ప్రకటిస్తూ, ఆయన త్యాగం వృథా కాదని పేర్కొన్నారు.

## ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ...

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ అయింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ భేటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, ప్రత్యేక సీఎస్ వికాస్ రాజ్ కూడా హాజరయ్యారు. వరంగల్ జిల్లా నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రులు, జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇచ్చారు. ఏ కార్మికుడు కూడా ఆవేశంతో అనాలోచిత నిర్ణయం తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణమే అమలు చేయాలని జేఏసీ నేతలు పట్టుబట్టారు. కార్మికులు లేవనెత్తిన 32 డిమాండ్లలో 29 అంశాలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రులు తెలిపారు. మిగిలిన మూడు అంశాలపై అధ్యయనం కోసం కొంత సమయం కావాలని అన్నారు. అయితే ఏయే డిమాండ్లు ఎప్పటిలోగా అమలు చేస్తారో లిఖితపూర్వక హామీ ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. స్థానిక ఆర్డీవో ఉమారాణి ఆయన మృతదేహానికి ఈరోజు నివాళులర్పించారు. అనంతరం ఈ ప్రకటన చేశారు. పరిహారంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఆర్టీసీలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు.

# నర్సంపేటకు వెళుతుండగా, సబితా ఇంద్రారెడ్డి, వినోద్ కుమార్ అరెస్టు

అరెస్టు చేసి రఘునాథపల్లి స్టేషన్‌కు తరలించిన పోలీసులు
పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు
ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. శంకర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో అరెస్టు చేశారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారిని రఘునాథపల్లి పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌కు పెద్ద ఎత్తున చేరుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నర్సంపేట వెళుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను స్టేషన్ ఘనపూర్ పోలీసులు మార్గమధ్యంలో ఆపి, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా, నర్సంపేటలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకువెళ్లడానికి కార్మికులు ప్రయత్నించారు. డిపో వద్ద ఆయనకు నివాళులు అర్పిస్తామని వారు తెలిపారు. అయితే అందుకు పోలీసులు నిరాకరించారు. దీంతో పోలీసులు, కార్మికుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపోకు తరలించి, కార్మికులు ఆయనను కడసారిగా చూసి నివాళులు అర్పిస్తామని చెబుతుంటే పోలీసులకు వచ్చిన ఇబ్బంది ఏమిటని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఆయన వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు, కార్మికుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 22 ఏళ్లకు పైగా నర్సంపేట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న శంకర్ గౌడ్ మృతదేహానికి కార్మికులు డిపో వద్ద నివాళులు అర్పిస్తేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.



# సాయిసుదర్శన్ మెరుపు శతకం...

# ఆర్సీబీ ముందు భారీ టార్గెట్

**ఐపీఎల్‌లో సాయి సుదర్శన్ అద్భుత సెంచరీ**

**కెప్టెన్ గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు 128 పరుగుల భాగస్వామ్యం**

**ఆర్సీబీతో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు**

**20 ఓవర్లలో 3 వికెట్లకు 205 పరుగులు చేసిన జీటీ**

**బెంగళూరు ముందు 206 పరుగుల విజయ లక్ష్యం**

ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (జీటీ) యువ బ్యాటర్ సాయి సుదర్శన్ (100) అద్భుత శతకంతో కదం తొక్కాడు. చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న సుదర్శన్, తన మెరుపు ఇన్నింగ్స్‌తో గుజరాత్ జట్టు భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఫలితంగా గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, గుజరాత్ ఓపెనర్లు సాయి సుదర్శన్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. వీరిద్దరూ ఆర్సీబీ బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పరుగుల వరద పారించారు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 128 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 32 పరుగులు చేసిన గిల్ ఔటైనప్పటికీ, సుదర్శన్ తన జోరు కొనసాగించాడు. కేవలం 58 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్ల సహాయంతో సుదర్శన్ 100 పరుగులు పూర్తి చేశాడు. సెంచరీ చేసిన వెంటనే హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన జోస్ బట్లర్ (25), చివర్లో వాషింగ్టన్ సుందర్ (19), జాసన్ హోల్డర్ (23) వేగంగా ఆడటంతో గుజరాత్ స్కోరు 200 దాటింది. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ తలో వికెట్ పడగొట్టారు. సొంత మైదానంలో ఆడుతున్న ఆర్సీబీ, గెలుపు కోసం 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది.



# ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్...

# రాజస్థాన్ తో పోరులో కమిన్స్ ఆడడం పక్కా



**రాజస్థాన్‌తో మ్యాచ్‌కు అందుబాటులో ఉండనున్న పాట్ కమిన్స్**

**సోషల్ మీడియా ద్వారా తన పునరాగమనాన్ని ధృవీకరించిన కెప్టెన్**

**వెన్ను గాయం స్కాన్ కోసం ఆస్ట్రేలియాకు వెళ్లిన కమిన్స్**

**ఇషాన్ కిషన్ నుంచి కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరణ**

**మధుశంక స్థానంలో తుది జట్టులోకి వచ్చే అవకాశం**

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) అభిమానులకు శుభవార్త. జట్టు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ తిరిగి జట్టుతో చేరాడు. శనివారం జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు తాను అందుబాటులో ఉంటానని ధృవీకరించాడు. ఈ వార్తతో ఎస్ఆర్‌హెచ్ శిబిరంలో కొత్త ఉత్సాహం నెలకొంది. సీజన్ ప్రారంభానికి ముందే భారత్‌కు వచ్చినప్పటికీ, కమిన్స్ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్ తర్వాత వెన్ను గాయం స్కాన్ కోసం ఆస్ట్రేలియా వెళ్లాడు. శుక్రవారం జరిగిన ఫిట్‌నెస్ టెస్టులో ఉత్తీర్ణత సాధించడంతో, తిరిగి బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. “చాలా కాలం తర్వాత తిరిగి వస్తున్నా. రేపటి మ్యాచ్‌లో ఆడేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా“ అని కమిన్స్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశాడు. ఆస్ట్రేలియా టెస్ట్ కెప్టెన్ అయిన కమిన్స్, యాషెస్ సిరీస్ తర్వాత మరే అంతర్జాతీయ మ్యాచ్ ఆడలేదు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌నకు కూడా దూరమయ్యాడు. అతని స్థానంలో ఇప్పటిదాకా ఎస్ఆర్‌హెచ్ జట్టుకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతని నాయకత్వంలో ఎస్ఆర్‌హెచ్ 7 మ్యాచ్‌లలో 4 గెలిచి, +0.820 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. కమిన్స్ రాకతో, అతను తిరిగి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. అతని చేరికతో పేసర్ దిల్షాన్ మధుశంకపై వేటు పడే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో ఒకే మ్యాచ్ ఆడిన మధుశంక, 4 ఓవర్లలో 36 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఎషాన్ మలింగ ఇతర విదేశీ ఆటగాళ్లుగా తుది జట్టులో కొనసాగనున్నారు.

# టైటాన్స్‌తో మ్యాచ్... చిన్నస్వామిలో

# టాస్ గెలిచిన ఆర్సీబీ

**ఐపీఎల్ 2026: ఆర్సీబీ, గుజరాత్ మధ్య కీలక పోరు**

**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బెంగళూరు కెప్టెన్ రజత్ పటీదార్**

**తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ నెమ్మదిగా ఉండొచ్చని పటీదార్ అంచనా**

**మొదట బ్యాటింగ్ అయినా ఫర్వాలేదన్న గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్**

**గుజరాత్ జట్టులోకి జాసన్ హోల్డర్, మానవ్ సుతార్**

ఐపీఎల్ 2026లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన అనంతరం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ మాట్లాడుతూ, ఛేజింగ్ కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.“ఈ పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా అనిపిస్తోంది. ఛేదనలో లక్ష్యం స్పష్టంగా తెలుస్తుంది కాబట్టి మాకు సౌలభ్యంగా ఉంటుంది. పిచ్‌పై పచ్చిక లేకపోవడంతో, తొలి ఇన్నింగ్స్‌లో ఇది కాస్త మందకొడిగా స్పందించే అవకాశం ఉంది“ అని పటీదార్ వివరించారు. మరోవైపు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగడంపై గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పందించాడు. “సాధారణంగా ఈ మైదానంలో ఛేజింగ్ జట్లకు మంచి రికార్డు ఉంది. కానీ ఈ వికెట్ సమతూకంగా కనిపిస్తోంది. పవర్‌ప్లేలో మంచి ఆరంభం లభిస్తే, దానిపైనే ఇన్నింగ్స్ నిర్మించవచ్చు. కాబట్టి మాకు ఇది మంచి గేమ్ అవుతుందని ఆశిస్తున్నా“ అని ధీమా వ్యక్తం చేశాడు. తమ జట్టులో రెండు మార్పులు చేసినట్లు, జాసన్ హోల్డర్ టైటాన్స్ తరఫున అరంగేట్రం చేస్తుండగా, మానవ్ సుతార్ తిరిగి జట్టులోకి వచ్చాడని గిల్ తెలిపాడు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పటిదార్ (కెప్టెన్), జితేశ్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ, రసిఖ్ సలామ్ దార్.

గుజరాత్ టైటాన్స్

సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, షారుఖ్ ఖాన్, జాసన్ హోల్డర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, మానవ్ సుతార్, కగిసో రబాడ, మహ్మద్ సిరాజ్.



# వాంఖెడేలో సంజు విధ్వంసం..

# శశి థరూర్ కవితాత్మక ప్రశంసలు!

**ముంబైపై 54 బంతుల్లో 101 పరుగులు చేసిన సంజు శాంసన్**

**అద్భుతమైన నైపుణ్యంతో చెక్కిన శతకం అని థరూర్ ప్రశంస**

**సునాయాసంగా సాధించాడని కితాబు**

ఐపీఎల్ లో నిన్న ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం సాధించింది. ముంబై వాంఖెడే మైదానం ఆతిథ్యమిచ్చిన ఈ మ్యాచ్ లో సీఎస్కే ఆటగాడు సంజు శాంసన్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటి ఆడాడు. కేవలం 54 బంతుల్లో 101 పరుగులు చేసి ముంబై బౌలర్లను చిత్తు చేశాడు. మ్యాచ్ లో సంజూ చూపిన ప్రతిభపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ఎక్స్ వేదికగా కవితా రూపంలో ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. “సంజులో ఏదో ఉంది, గాలిలో ఒక సొగసు, మణికట్టు కదలికతో, నిర్లక్ష్యపు చూపుతో. టైమింగ్ సరిగ్గా కుదిరి బంతి వికెట్‌ను తాకినప్పుడు, మనమందరం చేయాలని కోరుకునే పనులను అతను చేస్తాడు. జైపూర్ మిరుమిట్లు గొలిపే వెలుగుల నుండి వాంఖేడే సూర్యుడి వరకు, అతను ఒత్తిడిని పెంచి, ఆపై పరుగు లంకిస్తాడు. అద్భుతమైన నైపుణ్యంతో చెక్కిన శతకం. “చెపాక్“ అయినా, “డర్బన్“ అయినా, అతను ఆ నేలను తన ఆధీనంలోకి తీసుకుంటాడు. బలవంతంగా బాదడం గానీ, కష్టపడటం గానీ లేదు, కేవలం సునాయాసమైన గమనమే.స్వచ్ఛమైన కాంతి రేఖలతో చిత్రించిన వంద పరుగులు.ఆ మైలురాయిని చేరుకోవడానికి ఎంతకాలం వేచి ఉండాల్సి వచ్చినా, సంజు సాధించే అద్భుతానికి సాటి మరొకటి లేదు“ అంటూ కవితాత్మక శైలిలో ట్వీట్ చేశారు.





జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# తలకు గాయాలతో హర్యాన్వీ యువ నటి దివ్యాంక అనుమానాస్పద మృతి



ఇంట్లో అస్వస్థతకు గురై కుప్పకూలి ప్రాణాలు విడిచిన నటి

తలకు తీవ్ర గాయం కావడంతో మరణంపై అనుమానాలు

గుండెపోటు అని ప్రాథమికంగా భావిస్తున్నా కారణంపై లేని స్పష్టత

సోషల్ మీడియాలో దివ్యాంకకు 13 లక్షల మంది ఫాలోవర్లు

హర్యాన్వీ సంగీత ప్రపంచంలో ఎదుగుతున్న యువ నటి, మోడల్ దివ్యాంక సిరోహి (30) అనుమానాస్పద రీతిలో మరణించారు. మంగళవారం రాత్రి ఘజియాబాద్‌లోని రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో ఉన్న ఆమె నివాసంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. అకస్మాత్తుగా ఆరోగ్యం క్షీణించడంతో ఆమె కుప్పకూలిపోయారని, ఈ క్రమంలో తలకు తీవ్ర గాయమైందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఎంతో చురుగ్గా ఉండే దివ్యాంకకు ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు 13 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆమె ఇప్పటివరకు 50కి పైగా హర్యాన్వీ పాటల్లో నటించారు. సునంద శర్మ పాడిన 'మేరీ మమ్మీ నూ పసంద్ నహీ తూ' పాట వీడియోతో ఆమెకు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. మాసూమ్ శర్మ, అమిత్ సైనీ వంటి ప్రముఖ కళాకారులతో కలిసి పనిచేశారు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మంగళవారం దివ్యాంక బాగానే ఉన్నారు. తన సోదరుడి కోసం వంట కూడా చేశారు. అయితే, కాస్త నలతగా ఉందని చెప్పినట్టు తెలిసింది. ఇంతలో ఆమె సోదరుడు అత్యవసర పని మీద బయటకు వెళ్లగా, మెయిన్ గేట్‌కు తాళం వేయమని మెసేజ్ పెట్టారు. దీనికి ఆమె "ఓకే" అని సమాధానమిచ్చారు. కానీ, కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి వచ్చేసరికి దివ్యాంక విగతజీవిగా పడి ఉన్నారు. ఆమె శరీరం బిగుసుకుపోయి, స్వల్పంగా వాపు కనిపించిందని బంధువులు తెలిపారు.ప్రాథమికంగా గుండెపోటు కారణంగా మరణించి ఉండొచ్చని భావిస్తున్నప్పటికీ, మరణానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. ఆమె ఆకస్మిక మృతి పట్ల హర్యాన్వీ కళాకారుడు మన్‌జీత్‌తో పాటు పలువురు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌కు చెందిన దివ్యాంక తన సోదరుడు, సోదరితో కలిసి ఘజియాబాద్‌లో నివసిస్తున్నారు.

# 'బాహుబలి 2' రికార్డు బద్దలు.. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' ప్రభంజనం

బాహుబలి 2 కలెక్షన్ల రికార్డును బ్రేక్ చేసిన 'ధురంధర్ 2'

ప్రపంచవ్యాప్తంగా రూ.1812 కోట్లకు పైగా వసూలు చేసిన చిత్రం

భారత సినీ చరిత్రలో కలెక్షన్ల పరంగా రెండో స్థానానికి ఎగబాకిన వైనం

ఇప్పటికీ థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న 'ధురంధర్ 2'

భారతీయ సినీ చరిత్రలో మరో కొత్త అధ్యాయం లిఖించబడింది. లెజెండరీ మూవీ 'బాహుబలి 2'ని దాటుకుని 'ధురంధర్ 2' చిత్రం మరో మెట్టు పైకి ఎగబాకింది. మార్చి 19న విడుదలైన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తూ తాజాగా ఒక అరుదైన మైలురాయిని అధిగమించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.1,812 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, అత్యధిక వసూళ్లు రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో రెండో స్థానానికి దూసుకెళ్లింది.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' చిత్రం సుమారు రూ.1,810 కోట్ల వసూళ్లతో ఇన్నేళ్లుగా రికార్డుల రారాజుగా కొనసాగింది. ఈ అసాధారణ రికార్డును సమీప భవిష్యత్తులో ఏ సినిమా కూడా అధిగమించలేదని ట్రేడ్ పండితులు భావించారు. అయితే, వారి అంచనాలను తలకిందులు చేస్తూ 'ధురంధర్ 2' ఈ రికార్డును బద్దలు కొట్టింది. విడుదలైన మొదటి రోజు నుంచే అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం, తాజాగా 'బాహుబలి 2' లైఫ్‌టైమ్ గ్రాస్‌ను దాటి సినీ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ప్రస్తుత ట్రేడ్ నివేదికల ప్రకారం భారత సినీ చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్ 5 చిత్రాల జాబితాలో మార్పులు చోటుచేసుకున్నాయి. చైనా వసూళ్లతో కలిపి సుమారు రూ.2,000 కోట్లకు పైగా వసూళ్లతో 'దంగల్' అగ్రస్థానంలో కొనసాగుతోంది. తాజాగా రూ.1,812 కోట్లతో 'ధురంధర్ 2' రెండో స్థానంలో నిలవగా, రూ.1,810 కోట్లతో 'బాహుబలి 2' మూడో స్థానానికి పరిమితమైంది. ఈ జాబితాలో 'పుష్ప 2' (రూ.1,742 కోట్లు), 'ఆర్ఆర్ఆర్' (రూ.1,300 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. 'ధురంధర్ 2' ఇంకా థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడుతుండటంతో దాని తుది వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.





# ఆ సీన్ చేస్తున్నప్పుడు చాలా అసౌకర్యంగా అనిపించింది.. ముద్దు సన్నివేశంపై కాజోల్ వ్యాఖ్యలు

'ద ట్రయల్' సిరీస్ లో అధర చుంబనం సీన్

మూడు దశాబ్దాల కెరీర్ లో తొలిసారి నో కిస్సింగ్ పాలసీని పక్కనపెట్టిన కాజోల్

ఆ పాత్రలోని భావోద్వేగాలను పండించడానికి ఆ సీన్ అవసరమని వెల్లడి

బాలీవుడ్ నటి కాజోల్ తన మూడు దశాబ్దాల కెరీర్‌లో మొదటిసారి తన 'నో కిస్సింగ్' పాలసీని పక్కనబెట్టి వార్తల్లో నిలిచారు. తన ఓటీటీ డెబ్యూ సిరీస్ 'ద ట్రయల్' కోసం ఈ నిబంధనను అతిక్రమించి, సహనటుడు జీషూ సేన్ గుప్తాతో కిస్ సీన్‌లో నటించి అందరినీ ఆశ్చర్యపరిచారు.తాజాగా ఒక యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో కాజోల్ మాట్లాడుతూ, ఆ సన్నివేశం చిత్రీకరించేటప్పుడు తాను అనుభవించిన మానసిక సంఘర్షణను బయటపెట్టారు. "ఆ సీన్ కేవలం శృంగారం కోసం పెట్టింది కాదు. కథా పరంగా ఆ పాత్రలోని భావోద్వేగాలను పండించడానికి అది చాలా అవసరం. అందుకే కథ విన్నప్పుడు ఓకే చెప్పాను. కానీ సెట్స్‌కి వెళ్ళాక చాలా అసౌకర్యంగా అనిపించింది. చివరి నిమిషంలో 'ఇది చేయను' అని చెప్పేద్దామని అనుకున్నాను. కానీ వృత్తిధర్మం కోసం నా ఇబ్బందిని పక్కనబెట్టి నటించాను" అని ఆమె వివరించారు. 1999లో హీరో అజయ్ దేవగణ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న కాజోల్‌కు నైసా, యుగ్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెళ్లయిన తర్వాత కూడా నటనలో తనదైన ముద్ర వేస్తున్నారు.